అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

ఉత్సవ విగ్రహాలకు పూజలు చేస్తున్న మాధవానంద సరస్వతీ

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 20: జిల్లా కేంద్రంలోని ద్వారకా నగర్ కాలనీలో గురువారం ప్రతిష్ఠించే అభయాంజనేయ విగ్రహానికి మాధవానంద సరస్వతీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు, అనంతరం అన్నదానం చేశారు.

బాధిత కుటుంబాలకు మాజీఎమ్మెల్యే పరామర్శ

మృతదేహాలను సందర్శించి, కుటుంబీకులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే

మెదక్ రూరల్, నవంబర్ 20: బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బుధవారం మెదక్ దవాఖానలో పరామర్శించారు. హవేళీఘనపూర్ మండలంలోని ఫరీద్‌పూర్ వద్ద సమీపంలో మంగళవారం సాయంత్రం బైకు అదుపు తప్పి జక్కన్నపేట గ్రామానికి చెందిన ప్రభాకర్, మహేశ్ మృతి చెందిన విషయాన్ని ఆమె తెలుసుకుని మృతదేహాలను సందర్శించారు. చిన్న వయస్సులో యువకులు మృతి చెందాడం బాధాకరమన్నారు. వీరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ ఉన్నారు.

గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరు

కౌడిపల్లి, నవంబర్ 20: మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ సారశంకర్‌గౌడ్ నూతన గృహ ప్రవేశానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి బుధవారం హాజరయ్యారు. శంకర్ గౌడ్ దంపతులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఆమె వెంట పార్టీ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, నాయకులు అంజాగౌడ్, పెంటాగౌడ్ , మొగులా గౌడ్, గోపాల్, శేఖర్, దశరథ్, మనోహర్‌గౌడ్, సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ ప్రతాప్ గౌడ్ తదితరులు ఉన్నారు .

విష్ణు ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు

నర్సాపూర్, నవంబర్ 20: నర్సాపూర్‌లోని విష్ణు ఫార్మసీ కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రాం (నూతన విద్యార్థుల పరిచయ వేదిక)ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య విస్సం మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువతదే కీలకపాత్ర అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా వాటిని అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అక్రిడేషన్ డైరెక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యార్థులతో కలిసి పలు రకాల పరిశోధనలు, వారితో కలిసి నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్‌రావు, ఫార్మస్యూటికల్ సైన్స్ యూనివర్సిటీ ఆఫ్ ఫిన్‌లే, యూఎస్ఏ ప్రొఫెసర్ ఎమ్.చంద్రశేఖర్ పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో బీవీఆర్ఐటీ డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ రమేశ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



చిలిపిచెడ్: సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

రామాయంపేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న డైరెక్టర్ మామిడి సిద్ధరాములు

నిజాంపేట: సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌గౌడ్

చిలిపిచెడ్, నవంబర్ 20: నర్సాపూర్‌లోని క్యాంప్ కార్యాయలంలో చిలిపిచెడ్ మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన పలువురికి ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఎస్.మాణిక్యరెడ్డికి రూ.60 వేలు, నదరి భాగమ్మకు రూ.18వేలు, ధర్పల్లి నర్సింలుకు రూ.15వేలు, కుమ్మరి వీరమణికి రూ.16500, గుగ్లోత్ శివరామ్‌కు రూ.29,500 మాజీ సర్పంచులు స్వరూపావిఠల్, శంకరయ్యతో కలిసి అందజేశారు.

రామాయంపేటలో..

రామాయంపేట, నవంబర్ 20: మండలంలోని కోనాపూర్ గ్రామం పెద్ద తండాకు చెందిన మాలోత్ భాస్కర్‌కు రూ.36 వేలు, చిగుళ్ల భాగ్యకు రూ.11,500 విలువైన చెక్కులను సొసైటీ డైరెక్టర్ మామిడి సిద్ధరాములు, పార్టీ అధ్యక్షుడు మామిడి సతీశ్ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో గడ్డం సురేశ్, పసుల అంజయ్య, చాకలి భీమయ్య, కేతావత్ మహేందర్, బన్సి తదితరులు ఉన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, నవంబర్ 20: మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన రాణికి రూ.8,500, మారుతి కిరణ్‌గౌడ్‌కు రూ.20 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకుడు లక్ష్మణ్‌గౌడ్ అందజేశారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

పెద్దశంకరంపేట, నవంబర్ 20: తహసీల్ కార్యాలయంలో 27 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి బుధవారం అందజేశారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేసీబాయి, ఎంపీడీవో రఫీకున్నీసా, నాయకులు రాయిని మధు, నారాగౌడ్, సత్యనారాయణ, సంగమేశ్వర్, దేవేందర్ తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



నిజాంపేట: ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్

మెదక్‌రూరల్: గాయత్రీ రైస్‌మిల్‌లో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో రమాదేవి

చిన్నశంకరంపేట: కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ మన్నన్

నిజాంపేట, నవంబర్ 20: కొనుగోలు కేంద్రాలకు తరలించే ధాన్యంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ రైతులకు సూచించారు. బుధవారం రామాయంపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో నందిగామలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. వరి కుప్పలోని ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. మండల ఏవో సోమలింగారెడ్డి, ఏఈవోలు రాజు ఉన్నారు.

ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలి

మెదక్‌రూరల్ నవంబర్ 20: రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా లారీల్లోని ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని మెదక్ ఆర్డీవో రమాదేవి మిల్లర్స్ యాజమాన్యాన్ని ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆర్డీవో హవేళీఘన్‌పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. గాయత్రీ రైస్‌మిల్‌లో ఆకస్మికంగా తనిఖీచేశారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చిన్నశంకరంపేట, నవంబర్ 20: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మన్నన్ సూచించారు. బుధవారం వివిధ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.

తప్పుడు సమాచారం నమ్మొద్దు: ఎస్సీ

- సోషల్ మీడియాలో వచ్చే ప్రచారాలపై ఎస్సీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

నర్సాపూర్/ మెదక్ అర్బన్, నవంబర్ 20: సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని ఎస్సీ ఉదయ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చనిపోయిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారని కొందరు ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు చేశారని సీఐ జాన్‌రెడ్డి, ఎస్సై లింగంతో కలిసి నర్సాపూర్ పీఎస్‌లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఇమ్మడి శ్రీనివాస్ ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ని నారాయణపూర్ శివారులో 3.05 ఎకరాల భూమి ఉన్నదని, ఆ భూమిని 2011లో లచ్చిరాంతండాకు చెందిన ఇమ్మడి శ్రీనివాస్ కొన్నాడు. ఈ భూమిని సెప్టెంబర్ 21, 2024 లచ్చిరాంతండాకు చెందిన పాత్‌లోత్ దేవీసింగ్, సూర్య, ఆంజనేయులు, విఠల్ కబ్జా చేశారని శ్రీనివాస్ నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశాడు. దీంతో కేసు నమోదు చేసి, ఎస్సై విచారణ చేపట్టారు. విచారణలో ఎఫ్ఐఆర్‌లో ఉన్న పాత్‌లోత్ విఠల్ మృతిచెందినట్లు తేలింది. విచారణ అనంతరం కేసులోని చనిపోయిన వ్యక్తిని తొలిగించారు. ఈ విషయంలో చనిపోయిన వ్యక్తిని ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారని పాత్‌లోత్ దేవీసింగ్, పాత్‌లోత్ ఆంజనేయులు సోషల్ మీడియాలో వైరల్ చేశారు. పోలీసులు లాలూచీ పడ్డారని ప్రచారం చేశారు. నిందితుల వద్ద భూమికి సంబంధించిన పాస్‌బుక్ ఉంటే కోర్టు ద్వారా వెళ్లాలని పోలీసులు సూచించారు. నిందితులు ఈనెల 8న ఆ భూమిలోకి వెళ్లి గుడిసె వేస్తున్నారని శ్రీనివాస్ మళ్లీ ఫిర్యాదు చేయడంతో ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి, ఇంతకు ముందే కేసు నమోదు అయ్యిందని, మళ్లీ ఎందుకు వచ్చారని చెప్పినట్లు తెలిపారు. నిందితులు ఈ భూమి విషయంలో ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, DUDDYALA KUMARA SWAMY S/o D YETTAIAH LATE, 38 years, R/o. H.No. 13-75, SN Colony, Ramachandrapuram, Sanga reddy (D), Telangana - 502032 hereby inform that I have changed my name as **DUDDYALA KUMARA SWAMY** (New name) from Duddala Kumara Swamy (old name) for all official, Legal and other purposes.

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

CHANGE OF NAME

★I, NOORJAHAN BEGUM, W/o. Aziz Mohammed, R/o. 1-8-97/1, Ithwarpet, Narayankhed, Sanga Reddy Dist., TS. Changed My Name as NOORJAHAN BEGUM, W/o. Mohammed Aziz Qureshi.
NT-Narsa

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వివరాలు సరిగా నమోదు చేయాలి

పెద్దశంకరంపేటలో సమగ్ర కుటుంబ సర్వేనుపరిశీలిస్తున్న జడ్పీ సీఈవో ఎల్లయ్య

రామాయంపేట: మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ ఇంట్లో సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్

చిన్నశంకరంపేట: ఇంటింటి సర్వే పత్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ మన్నన్

- జడ్పీ సీఈవో ఎల్లయ్య

పెద్దశంకరంపేట, నవంబర్ 20: సమగ్ర సర్వేను సక్రమంగా చేపట్టాలని జడ్పీ సీఈవో ఎల్లయ్య అన్నారు. పెద్దశంకరంపేటలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను పరిశీలించారు. తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలన్నారు. ఆయనతో ఎంపీడీవో రఫీకున్నీసా, ఈవో వెంకట్రాములు, ఉన్నారు.

సర్వేను పకడ్బందీగా చేయాలి

టేక్మాల్, నవంబర్ 20: సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని డీపీవో యాదయ్య సూచించారు. టేక్మాల్‌లో ఆయన బుధవారం పర్యటించారు. గ్రామంలో కొనసాగుతున్న సర్వే వివరాలను ఈవో రాకేశ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. వివరాలు నమోదు చేయడంలో ఏమాత్రం తప్పులు దొర్లకుండా చూసుకోవాలని సూచించారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన డీపీవో

టేక్మాల్‌లో డాక్టర్ వాటర్ ప్లాంట్‌ను డీపీవో ప్రారంభించారు. రక్షిత తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయనతో ఎంఈవో సుజాత, ఎంపీవో రియాజోద్దీన్, ఈవో రాకేశ్‌కుమార్ ఉన్నారు.

చిలిపిచెడ్ః చండూర్‌లో సర్వే పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో ఆనంద్

సమగ్ర సర్వేకు సహకరించాలి

రామాయంపేట, నవంబర్ 20: సమగ్ర సర్వేకు సహకరించాలని పురపాలిక కమిషనర్ దేవేందర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ గృహంలో ఎన్యూమరేటర్, అధికారులు సర్వే చేశారు. సర్వేలో మేనేజర్ శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎన్యూమరేటర్లు సుకన్య, శ్రీధర్‌రెడ్డి, ప్రసాద్, శంకర్ ఉన్నారు.

కొనసాగుతున్న కులగణన సర్వే

చిలిపిచెడ్, నవంబర్ 20: మండలంలోని చండూర్, చిట్కుల్, ఫైజాబాద్ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కుటుంబ సర్వేను ఎంపీడీవో ఆనంద్ పర్యవేక్షించారు. ఆయనతో గ్రామ కార్యదర్శి జితేందర్ ఉన్నారు.

సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

చిన్నశంకరంపేట, నవంబర్ 20: సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ మన్నన్ సూచించారు. మండలంలోని మిర్జాపల్లి తండాలో ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

మెదక్ మున్సిపాలిటీ: విజేతలకు బహుమతులు అందజేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ సహాసినిరెడ్డి

రామాయంపేటలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 20: గ్రంథాలయాలను స్వదినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ చిలుముల సుహాసినిరెడ్డి అన్నారు. వారం రోజులుగా జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. వారోత్సవాల్లో వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. చివరి రోజు నర్సాపూర్ లైబ్రేరియన్ యాదగిరి సేకరించిన పురాతన నాణేలు, పోస్టల్ స్టాంప్స్ ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నది. కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, డీఈవో రాధాకిషన్, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ, లైబ్రేరియన్లు నరేందర్‌రెడ్డి, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులంలో గ్రంథాలయ వారోత్సవాలు

రామాయంపేట, నవంబర్ 20: రామాయంపేట గురుకుల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. బుధవారం ప్రిన్సిపాల్ సంధ్యారాణి, లైబ్రేరియన్ దుర్గ, అధ్యాపక బృందం గ్రంథాలయంలోని నవలలు, మహనీయుల పుస్తకాలు, ఆటల పుస్తకాలు పరిశీలించారు.

మెదక్ మున్సిపాలిటీ: పురాతన నాణేలు, పోస్టల్ స్టాంపులను తిలకిస్తున్న సహాసినిరెడ్డి

రేపు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 20: మెదక్‌లోని అథ్లెటిక్స్ స్టేడియంలో ఈనెల 22న స్టేట్ సబ్ జూనియర్ 10వ అథ్లెటిక్స్(అండర్-8, 10, 12) బాలబాలికల జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరమణ, మధుసూదన్ బుధవారం ప్రకటనలో తెలపారు. రన్స్ త్రో, జెమ్స్ విభాగాల్లో ఎంపికలు ఉంటాయన్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసి డిసెంబర్‌లో మంచిర్యాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులు తమ వెంట వయస్సు ధ్రువీకరణ పత్రం తప్పకుండా తీసుకుని ఉదయం 9 గంటల వరకు స్టేడియానికి చేరుకోవాలని సూచించారు. వివరాలకు 9963005540 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

నేడు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 20: మెదక్‌లో గురువారం నీటి సరఫరా జరగదని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. సింగూర్ ప్రాజెక్ట్ నుంచి సరఫరా అయ్యే మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కావడంతో మరమ్మతుల దృష్ట్యా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రైస్‌మిల్లును ప్రారంభించిన ఎంపీ

నిజాంపేట, నవంబర్ 20: మండలంలోని కల్వకుంటలో నిర్మించిన సదాశివ ఇండస్ట్రీస్ రైస్‌మిల్లును బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ప్రారంభించారు.

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

చిన్నశంకరంపేట, నవంబర్ 20: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించిన వారి గొంతు నొక్కుతున్నదని, అంతమాత్రాన ఉద్యమాన్ని ఆపేది లేదని ఎస్టీ నాయకులు స్పష్టం చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్లకు వెళ్తున్న మండల ఎస్టీ నాయకులను చిన్నశంకరంపేట పోలీసులు అరెస్టు చేశారు. సుధాకర్ నాయక్, రమేశ్ నాయక్, శ్రీను నాయక్ మోతీలాల్‌కు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు సంఘీభావం తెలిపారు.

గైర్హాజరైన విద్యార్థుల వద్దకు అధ్యాపకులు

వెల్దుర్తి, నవంబర్ 20: వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన గైర్హాజరైన విద్యార్థుల వద్దకు అధ్యాపకులు వెళ్లి పిల్లలను కళాశాలను పంపించాలని బుధవారం వారి తల్లిదండ్రులను కోరారు. పిల్లలను రోజూ కళాశాలకు పంపించాలని, హాజరు శాతం లేకుండా పరీక్షలు రాయలేరని తెలిపారు. విద్యతోనే పిల్లలకు భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత చదువులకు ఇంటర్ కీలకమని సూచించారు.

హామీలు విస్మరించిన ప్రభుత్వం: సీపీఎం

రామాయంపేట, నవంబర్ 20: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిసున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం, నాయకులు బాలమణి అన్నారు. బుధవారం రామాయంపేటలో విలేకరులతో మాట్లాడారు.

ఎండు గంజాయి పట్టివేత

నర్సాపూర్, నవంబర్ 20: నర్సాపూర్ సమీపంలోని అర్బన్ పార్కు వద్ద ఎండు గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ పద్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే రోడ్డు పక్కన గల అర్బన్ పార్క్ దగ్గర ఎండు గంజాయి విక్రయిస్తున్న సమాచారం మేరకు మంగళవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. నర్సాపూర్‌కు చెందిన మహమ్మద్ షాజిద్ ఖాన్ సుజుకి యాక్సెస్ ఏపీ 11 ఏటీ 2097పై ఎండు గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. నిందుతుడి నుంచి 104 గ్రాములు ఎండుగంజాయి, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా చట్టం-1985 ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ బి.అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

మతి స్థిమితం లేని వృద్ధుడు ఆత్మహత్య

భద్యా(ఫైల్)

పాపన్నపేట, నవంబర్ 20: మతిస్థిమితం లేని వృద్ధుడు ఊరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పాపన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొడ్చన్‌పల్లి తండాలో జరిగింది. ఏఎస్సై సంగన్న కథనం ప్రకారం.. పాల్త్యభద్యా (68) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. ఏడాది క్రితం ఇతడి మనువడు ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో నుంచి వెళ్లి రాత్రి వరకు తిరిగిరాలేదు. దీంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కలా వెతికారు. తండా సమీపంలోని చెట్టుకు ఉరేసుకుని ఉన్న భద్యా మృతుదేహం కనిపించిది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

చెరువులో పడి ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ట్రాక్టర్‌తో సహా చెరువులో పడిపోయిన రమేశ్

నర్సాపూర్, నవంబర్ 20: ట్రాక్టర్‌తో పాటు ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన ఘటన మండలంలోని రుస్తుంపేట్ గ్రామంలో బుధవారం జరిగింది. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. రుస్తుంపేట్ గ్రామానికి చెందిన పులిమేటి రమేశ్(26) గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో చెత్తను తీసుకెళ్లి డంప్‌యార్డ్‌లో వేసి తిరిగి వస్తున్నాడు. గ్రామ సమీపంలోని చెరువు కట్టపై ట్రాక్టర్ అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లింది. ఘటనలో రమేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

కప్పేస్తున్న మంచుదుప్పటి

చిన్నశంకరంపేట, నవంబర్ 20: ఉదయం 8 గంటలు దాటినా పొగమంచు కప్పేస్తున్నది. దీంతో చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. సాయంత్రం 5 అయ్యిందంటే చాలు చలితో వణికిపోతున్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని అంబాజిపేటలో చలికి తట్టుకోలేక యువకులు చలి మంటలు వేసుకున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.